# వెబ్ లో తెలుగువెలుగులు

**వికీపీడియా** ఒక స్వతంత్ర స్వేచ్ఛా విజ్ఞాన సర్వస్వం. ఇది అనేక మంది పాఠకుల యొక్క సమిష్టి కృషితో తయారు చేయబడుతోంది. దాదాపు 25 వేల తెలుగు వ్యాసాలతో అన్ని భారతీయ భాషల వికీపీడియాల కంటే తెలుగు వికీపీడియా (ముద్దుగా **తెవికీ**) ముందంజలో ఉంది. కొత్త వ్యాసాలు రాయడానికి మరియు ఉన్న వ్యాసాలని మెరుగుపరచడానికి ముందుకు రమ్మని తెవికీ మిమ్మలని ప్రోత్సహిస్తుంది.

http://te.wikipedia.org

వందలాది మంది ఇప్పుడు తెలుగులో బ్లాగులు రాస్తున్నారు. బ్లాగు అంటే ఒక రకంగా ప్రపంచానికి తెరిచిఉంచిన మీ డైరీ. మీ ఆలోచనలు, అభిప్రాయాలు, అనుభూతులు ఇలా అందరితో పంచుకోవాలనుకుంటున్నదేదైనా మీ బ్లాగులో రాసుకోవచ్చు. తెలుగులో బ్లాగు మొదలుపెట్టడానికి మీకవసరమైన సహాయం అందించడానికి **తెలుగుబ్లాగు** సమూహం ఎప్పుడూ సిద్ధం. http://groups.google.com/group/telugublog

తెలుగు బ్లాగర్లందరూ రాసే టపాలన్నింటిని ఒకేచోట చదవుకోడానికి **కూడలి** మీకు తోడ్పడుతుంది. http://veeven.com/koodali

కంప్యూటర్లో తెలుగు ఎలా రాయాలి అని ఆలోచిస్తున్నారా? ఇందుకు అనేక సాధనాలు ఉన్నాయి. వాటిలో **లేఖిని** ఒకటి. దీని ద్వారా తెలుగునే ఇంగ్లీష్ స్పెల్లింగులతో టైపుచేసి, తెలుగు లిపిని పొందవచ్చు.

http://lekhini.org

వెబ్ లోనితెలుగు అంతా మీ బ్రౌజరు ముంగిట్లోకి రావాలంటే **తెలుగు పట్టీ** ని ప్రయత్నించండి. తాజా తెలుగు కబుర్లు, తెలుగు పత్రికలు మరియు పరికరాలు, ఇతర తెలుగు వెబ్సైట్లు అన్నీ చిటికెలో మీ ముందుంటాయి.

**http://telugubloggers.communitytoolbars.com**

